

కార్మిక హక్కుల కోసం నిరంతర పోరాటం

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

సోమవారం | 02 నవంబరు , 2026 | పేజీలు : 5

నేడు సిపిఐ ఆధ్వర్యంలో
కరువు యాత్ర

ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించనున్న పల్లా వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

నల్లగొండ జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలి



ప్రజాపక్షం/నల్లగొండ: నల్లగొండ జిల్లాలో నెలకొన్న కరువు పరిస్థితులు,వర్షాభావంతో ఎండిపోతున్న పంట పొలాలు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఆధ్వర్యంలో సోమవారం (నవంబర్ 2) కరువు యాత్ర నిర్వహించనున్నారు.ఈ యాత్రలో సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్‌రెడ్డి,నల్లగొండ జిల్లా కార్యదర్శి,ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పాల్గొని వివిధ గ్రామాల్లో ఎండిపోయిన పంటలను పరిశీలించనున్నారు.కరువు యాత్రలో భాగంగా మునుగోడు మండలం చల్మెడ గ్రామం,చందూరు మండలంలోని బంగారుగడ్డ, నాంపల్లి మండలంలోని నర్సింహులగూడెం గ్రామాల్లో పర్యటించి రైతులతో నేరుగా మాట్లాడనున్నారు.ఆయా గ్రామాల్లో వర్షాభావ పరిస్థితుల కారణంగా ఎండిపోయిన వరి,పత్తి పంటలను పరిశీలించి,రైతులకు జరిగిన పంట నష్టాన్ని అంచనా వేయనున్నారు.సాగు కోసం రైతులు చేసిన పెట్టుబడులు,ప్రస్తుతం ఎదురవుతున్న ఆర్థిక ఇబ్బందులు,వ్యవసాయానికి అవసరమైన నీరు,విద్యుత్ సరఫరా సమస్యలను రైతుల నుంచి తెలుసుకోనున్నారు.ఈ వానాకాలం సీజన్‌లో నల్లగొండ జిల్లాలో పెద్ద ఎత్తున రైతులు వరి,పత్తి పంటలను సాగు చేశారు. అయితే ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో పాటు,వ్యవసాయానికి అవసరమైన విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడటంతో అనేక ప్రాంతాల్లో పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొంది.ముఖ్యంగా సాగునీరు అందక,బోర్లు,బావులపై ఆధారపడి సాగు చేసిన రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.వేలాది రూపాయలు పెట్టుబడులుగా పెట్టిన రైతులు పంటలు చేతికందక నష్టాల పాలవుతున్నారని సిపిఐ నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.నల్లగొండ జిల్లాలోని క్షేత్రస్థాయి పరిస్థితులను సమగ్రంగా పరిశీలించి జిల్లాను పూర్తిస్థాయిలో కరువు జిల్లాగా ప్రకటించాలని,రైతుల సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి,కరువు సహాయక చర్యలు వెంటనే ప్రారంభించేలా ఒత్తిడి తీసుకురావడమే ఈ కరువు యాత్ర ప్రధాన ఉద్దేశమని నాయకులు పేర్కొన్నారు.



కంటి చూపును సంరక్షించుకోవాలి

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

18వ విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దంపతులు

బొప్పాయి సాగుతో
బోలెడు లాభాలు



ఎల్‌నినో ఎఫెక్ట్‌ను తట్టుకొని పంటసాగు

డ్రిప్‌తో రూ.2.10లక్షల నికర ఆదాయం

2 ఎకరాల్లో 50 టన్నుల దిగుబడి

పంట మార్పిడితో ఆదర్శంగా చింత్రియాల రైతు



ప్రజాపక్షం/చింతలపాలెం : ఓ వైపు ఎండలు... మరోవైపు వర్షాభావ పరిస్థితులు.. ఇంకోవైపు సాగునీటి కొరత... అయినా ఆ రైతు తగ్గేదేలేదు అన్నచందంగా ఉద్యాన పంటల సాగుపై తన దృష్టి పెట్టాడు. తక్కువ నీటితో సాగు చేసి బొప్పాయిని ఎంచుకొని మంచి లాభాలు సాధించి పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నాడు. బిందు సేద్యాన్ని అందిపుచ్చుకొని రెండెకరాల్లో రూ.2.10లక్షల నికర ఆదాయం పొందుతూ జిల్లా రైతులకే మార్గదర్శిగా నిలుస్తున్నాడు చింతలపాలెం మండలం చింత్రియాల గ్రామానికి చెందిన షేక్ గాలే సాహెబ్.

రెండెకరాల్లో బొప్పాయి సాగు...

గాలే సాహెబ్ తనకున్న రెండెకరాల భూమిలో బొప్పాయి సాగు చేపట్టాడు. వాతావరణ మార్పులు, ఎల్‌నినో పరిస్థితులు, నీటి ఎద్దడిని దృష్టిలో పెట్టుకొని బిందు సేద్యం పద్ధతిని ఎంచుకున్నాడు. మొక్కల మొదళ్ల వద్దకే నేరుగా నీరు అందేలా డ్రిప్ విధానాన్ని ఏర్పాటు చేసుకున్నాడు. దీంతో నీటి వృధా తగ్గడంతోపాటు పంటకు అవసరమైన తేమను అందించగలిగాడు. సరైన యాజమాన్య పద్ధతులు పాటిస్తూ పంటను సాగు చేశాడు.

50 టన్నుల దిగుబడి.. రూ.2.10లక్షల లాభం...

రెండెకరాల్లో ఎకరాకు 25 టన్నుల చొప్పున మొత్తం 50 టన్నుల బొప్పాయి దిగుబడి సాధించాడు. పంట సాగుకు రూ.90వేలు ఖర్చు చేయగా విక్రయాల ద్వారా రూ.3లక్షల స్థూల ఆదాయం పొందాడు. పెట్టుబడి, ఇతర సాగు ఖర్చులు పోను రూ.2.10లక్షల నికర లాభం వచ్చినట్లు వివరించాడు. సాంప్రదాయ సాగుతో పోలిస్తే డ్రిప్ విధానం తనకు అదనపు ఆదాయం తెచ్చిపెట్టిందని రైతు చెబుతున్నాడు.

డ్రిప్‌తో నీటి పొదుపు... నీటి కొరత ఉన్న సమయంలో బిందు సేద్యం ఎంతో ఉపయోగపడిందని రైతు తెలిపాడు. మొక్కలకు అవసరమైన నీటిని వేర్ల వద్దకే అందించడం వల్ల నీటి వినియోగం తగ్గిందని చెప్పాడు. ప్రభుత్వం అందిస్తున్న సూక్ష్మ సేద్య పథకాలతో రైతులకు పెట్టుబడి భారం తగ్గుతోందని, ఆధునిక పదద్ధతులను ఇతర రైతులు కూడా అందిపుచ్చుకోవాలని కోరుతున్నాడు.

పంట మార్పిడితోనే మేలు... వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలు ఎంచుకోవాలని, నీటి లభ్యతను బట్టి ఉద్యాన పంటల సాగుపై దృష్టి పెట్టాలని సూర్యాపేట జిల్లా ఉద్యాన శాఖ అధికారులు సూచిస్తున్నారు. బిందు, తుంపర సేద్య పద్ధతులతో నీటిని పొదుపు చేసుకుంటూ పంటల వైవిధ్యీకరణ చేపడితే రైతులు మెరుగైన ఆదాయం పొందే అవకాశం ఉంటుందని పేర్కొంటున్నారు.



దేవాలయ అభివృద్ధికి విరాళం

ప్రజాపక్షం/పెన్‌పహాడ్ : స్వాతంత్ర్య సమరయోధులు, కమ్యూనిస్టు ఉద్యమంలో విశిష్ట సేవలందించిన కామ్రేడ్ ఉప్పల మట్టయ్య జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు అయ్యప్ప స్వామి దేవాలయ అభివృద్ధికి భారీ విరాళం అందజేశారు. ఆదివారం మండలంలోని చెట్లముకుందాపురం గ్రామంలో అయ్యప్ప స్వామి దేవాలయ ముఖద్వారం నిర్మాణం కోసం రూ.5లక్షల విరాళం ఎంతో ఉపయోగపడుతుందని దేవాలయ కమిటి సభ్యులు తెలిపారు. విరాళం అందించిన కామ్రేడ్ మట్టయ్య వెంకటరామమ్మ కుటుంబ సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గుండు లక్ష్మినారాయణ రామనర్సమ్మ, బొలిశెట్టి భద్రయ్య శశిరేఖ, జంగిలి ధనమ్మ, ఉప్పల లింగయ్య, శ్రీను, సత్యనారాయణ కోటమ్మ, ఉప్పల వెంకటమ్మ కోటయ్య, రాధిక సైదులు, ఉపేందర్ వినోద, ఉపేంద్ర సైదులు తదితరులు పాల్గొన్నారు.

గుండె సంబంధిత సమస్యల పట్ల అప్రమత్తం



ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : తోటి క్రీడాకారుల ఆరోగ్యమే తన ఆరోగ్యంగా భావిస్తూ షటిల్ ఆడే ప్రతి ఒక్కరూ గుండె సంబంధిత సమస్యల పట్ల అప్రమత్తంగా ఉండాలనే ఉచిత గుండె వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు గాయత్రి నర్సింగ్ హోమ్ నిర్వాహకులు, మున్సిపల్ కౌన్సిలర్ డాక్టర్ రామ్మూర్తి యాదవ్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఆర్వి ఆసుపత్రిలో షటిల్ క్రీడాకారుల కోసం ఉచిత గుండె వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఉచిత వైద్య శిబిరానికి సహకరించిన ఆర్వీ హాస్పటల్ నిర్వాహకులు డాక్టర్ అలక ప్రేమ్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. శిబిరంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఈసిజి, 2డి ఎకో పరీక్షలు నిర్వహించినట్లు వివరించారు.

హనుమంతుడికి మాజీ ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

ప్రజాపక్షం/హుజూర్‌నగర్: మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ ఆభయ ఆంజనేయ స్వామి వారి దేవాలయంలో హుజూర్‌నగర్ మాజీ ఎమ్మెల్యే, బిజేపి పార్టీ నాయకుడు, తెలంగాణ రాష్ట్ర ఎన్‌ఆర్‌ఐ సెల్ కన్వీనర్ శానంపూడి సైదిరెడ్డి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సైదిరెడ్డి మాట్లాడుతూ క్షేత్ర పాలకుడి దివ్య ఆశీస్సులతో పంటలు సమృద్ధిగా పండాలని నియోజకర్గంలోని ప్రజలందరూ అనందంగా జీవించాలని కోరారు.



కబడ్డీ క్రీడకు ఎనలేని ఆదరణ

ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : గ్రామీణ ప్రాంతాల్లో కబడ్డీ క్రీడకు ఎనలేని ఆదరణ ఉందని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సూర్యాపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా సబ్ జూనియర్ బాలుర కబడ్డీ సెలక్షన్స్‌ను నిర్వహించారు. ఈ ఎంపికలను కౌన్సిలర్ కొణతం రాజేష్ రెడ్డితో కలిసి ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఎంపికైన క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభను కనబరిచి సూర్యాపేట జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కబడ్డీ



అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అల్లం ప్రభాకర్ రెడ్డి, నామా నరసింహారావు, చైర్మన్ సోమి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, అసోసియేషన్ సభ్యులు ఇమామ్, రవీందర్ రెడ్డి, రమేష్ బాబు, ఇంద్రారెడ్డి, కోటి, క్రీడాకారులు పాల్గొన్నారు.

సిబ్బంది గౌరవప్రదమైన స్థానంలో ఉండాలి



ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ : పోలీస్ శాఖలో ఎన్నో ఏళ్లపాటు సేవలందించి పదవీ విరమణ పొందిన అధికారులు, సిబ్బంది సమాజంలో గౌరవ ప్రదమైన స్థానంలో ఉండాలని జిల్లా ఎస్పి కె. నరసింహా ఆకాంక్షించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కుడకుడ కోమటికుంటకు వెళ్లే మార్గంలో రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్స్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయ భవన నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. పదవీ విరమణ పొందినప్పటికి పోలీసుల మధ్య ఉన్న అనుబంధం ఎప్పటికి కొనసాగాలని, ఒకరికొకరు అండగా ఉంటూ సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. అసోసియేషన్ సభ్యుల సంక్షేమ కార్యక్రమాలకు తనవంతు సహకారం ఉంటుందని తెలిపారు. విధి నిర్వహణలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ ప్రజలకు సేవలందించిన రిటైర్డ్ పోలీసుల సంక్షేమానికి వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు కృష్ణారెడ్డి, అధ్యక్షులు దామోదర్ రెడ్డి, కార్యదర్శి పి. పుల్లయ్య, వైస్ ప్రెసిడెంట్ శంకర్ గౌడ్, జిల్లా పోలీస్ వైస్ ప్రెసిడెంట్ శంకర్ నాయక్, జనరల్ సెక్రటరీ వై. కిరణ్ పాల్గొన్నారు.

రేషన్ డీలర్స్ సంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా షేక్ ఫయాజ్ ఏకగ్రీవ ఎన్నిక

ప్రజాపక్షం/కోదాడ: తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్స్ సంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా కోదాడకు చెందిన షేక్ ఫయాజ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్రస్థాయిలో కీలక పదవి కోదాడకు చెందిన ఫయాజ్‌కు అప్పగించడంపై స్థానిక రేషన్ డీలర్లు,నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రేషన్ డీలర్స్ సంక్షేమ సంఘంలో గతంలో పలు పదవులు నిర్వహించిన ఫయాజ్ డీలర్ల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ ప్రత్యేక గుర్తింపు పొందారు. రేషన్ పంపిణీ వ్యవస్థలో ఎదురవుతున్న ఇబ్బందులు, డీలర్ల హక్కులు, సంక్షేమం, వృత్తిపరమైన సమస్యలపై సంఘం తరుపున పలుమార్లు తన గళాన్ని వినిపించారు. డీలర్ల సమస్యలను రాష్ట్రస్థాయి నాయకత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేశారు. సంఘంలో తనకు అప్పగించిన బాధ్యతలను



సమర్థవంతంగా నిర్వహిస్తూ డీలర్లకు అండగా నిలిచారు. ఈ క్రమంలో ఆయన సేవలను గుర్తించిన సంఘం రాష్ట్ర నాయకత్వం ఈ పదవి కట్టబెట్టడం పట్ల రేషన్‌డీలర్లు సంతోషం వ్యక్తం చేశారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు నాయికోటి రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఖాజామొయినుద్దీన్, షేక్ ఫయాజ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలి



ప్రజాపక్షం/కోదాడ: విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన పెంపొందించుకోవడం ద్వారా బాధ్యతయుతమైన పౌరులుగా ఎదగవచ్చని సీనియర్ సివిల్ జడ్జి కె.నురేష్ అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని తేజ టాలెంట్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన న్యాయవిజ్ఞాన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు భవిష్యత్‌లో ఉద్యోగాలకు వెళ్లే సమయంలో వారి ప్రవర్తన దృవీకరణ పత్రం, పోలీస్ రికార్డులు అత్యంత కీలకమని తెలిపారు. చిన్న చిన్న తప్పులు, కేసుల్లో చిక్కుకుని పోలీస్ రికార్డులలో పేర్లు నమోదైతే భవిష్యత్‌లో పెద్ద ఎత్తున ఇబ్బందులు ఎదురవుతాయని స్పష్టం చేశారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ, క్రమశిక్షణతో చదువుకోవాలని సూచించారు. ఈ సదస్సులో ఫోక్సో చట్టంతో పాటు వివిధ చట్టాలు, వాటి అమలు, చట్టాలను ఉల్లంఘిస్తే విధించే కఠిన శిక్షలపై విద్యార్థులకు వివరించారు. కోదాడ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గట్ల నర్సింహారావు అధ్యక్షతన వహించిన తేజ టాలెంట్ అడ్మిని స్టేటర్ రామ్మూర్తి, న్యాయవాదులు కన్నసాబ్, నాగుల్ పాషా, హుస్సేన్, లీగల్ పారా లీగల్ వాలంటీర్లు, కోర్టు సిబ్బంది, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



రోడ్డుపైనే పేరుకుపోయిన కంకర

వాహనదారులకు పొంచి ఉన్న ప్రమాదం

ప్రజాపక్షం/నేరేడుచర్ల: మండలంలోని పత్తేపురం బక్కయ్యగూడెం డాంబర్ రోడ్డుపై కంకర పేరుకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. టిప్పర్లు అతివేగంగా రాకపోకలు సాగిస్తుండటంతో వాటి నుంచి కంకర రోడ్డుపై పడుతుంది. ముఖ్యంగా కమలానగర్ నుండి రహదారిలోని పలు ములపుల వద్ద కంకర పెద్ద ఎత్తున పేరుకుపోయి ప్రమాదకరంగా మారింది. దీంతో అటుగా ప్రయాణించే ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి జారిపడే ప్రమాదం నెలకొంది. కొత్తగా నిర్మించిన డాంబర్ రోడ్డుపై కంకర పేరుకపోవడంతో వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళ్లల్లో ఈ మార్గంలో ప్రయాణించడం మరింత ప్రమాదకరంగా మారిందని స్థానికులు చెబుతున్నారు. నిత్యం ఈ రహదారిపై రాకపోకలు సాగించే ప్రజలు, వాహనదారులు ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయాందోళన గురవుతున్నారు. సంబంధింత అధికారులు జోక్యం చేసుకుని రోడ్డుపై పేరుకపోయిక కంకరను వెంటనే తొలగించాలని కోరుతున్నారు.

వైభవంగా పునర్వసు నక్షత్ర పూజలు



ప్రజాపక్షం/నేరేడుచర్ల: శ్రీరాముడి జన్మనక్షత్రమైన పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకుని ఆదివారం నేరేడుచర్ల పట్టణంలోని శ్రీ కొదండ రామాలయంలో ప్రత్యేక పూజలు వైభవంగా నిర్వహించారు. ఆలయ పూజారి కొలిచిన దిలీప్‌కుమార్ ఆధ్వర్యంలో ఉత్సవమూర్తులకు ఆవుపాలు, నెయ్యి, పంచదార, గంధం, తెనే వివిధ రకాల పండ్ల రసాలతో వేదమంత్రోచ్చరణల మద్య విశేష అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించి నీరాజనాలు, మంత్రపుష్పం సమర్పించారు. తీర్థప్రసాదాలను భక్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు రాచకొండ రామచందర్‌రావు, రాచకొండ మధు, నాగమాధవరావు, నరేష్, ఆలయ కమిటి చైర్మన్ కొణతం సత్యనారాయణరెడ్డి, చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి, తాటికొండ వెంకటరెడ్డి పాల్గొన్నారు.

ఓటు నమోదు చేయించుకోవాలి

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: మిర్యాలగూడ మండలంలోని వివిధ గ్రామాల్లో వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు గడువు సమీపిస్తున్నందున అర్హులైన పట్టభద్రులందరూ తప్పకుండా ఓటు నమోదు చేయించుకోవాలని నల్లగొండ జిల్లా రైతు బంధు సమితి మాజీ అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి కోరారు. ఆదివారం మిర్యాలగూడ మండల పరిధిలోని బాధలపురం, అవంతిపురం, అలగడప, జాలుబాయితండా, రాయనిపాలెం, ముల్కలకాల్వ గ్రామాలలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి విస్తృతంగా పర్యటించారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులు యాదవ్, మాజీ ఏఎంసీ డైరెక్టర్లు పులి జగదీష్, చిమట పద్మ మదార్, సర్పంచ్ అరుణ్, మాజీ సర్పంచులు భోగబోయిన రాజు, పుల్య నాయక్ పాల్గొన్నారు.





ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలి

ప్రజాపక్షం/మునగాల: త్వరలో జరగనున్న ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మునగాల పిఎసిఎస్ చైర్మన్ కందిబండ సత్యనారాయణ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని నేలమర్రి గ్రామంలో పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఓటర్ నమోదు ప్రక్రియలో భాగంగా ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కోలా ఉపేందర్ రావు, సర్పంచ్ సుందరయ్య, నర్రా వెంకటరెడ్డి, రవీందర్‌రెడ్డి, రాయి రవి, యుగందర్, పలువురు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

యువతను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం



ప్రజాపక్షం/కోదాడ: యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని నమ్మ పలికిన కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచిన అనంతరం మొండి చేయి చూపిస్తుందని బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఎస్‌కె నయీం విమర్శించారు. ఆదివారం కోదాడ పట్టణంలోని రెండు, మూడు, నాలుగు వార్డులలో పట్టభద్రులను కలిసి తమ పార్టీ అభ్యర్థి రాకేష్‌రెడ్డిని గెలిపించాలని విస్తృత ప్రచారం నిర్వహించారు. బిఆర్ఎస్ హయంలో వేలాది ఉద్యోగాలు కల్పించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. రాకేష్‌రెడ్డిని గెలిపిస్తే శాసన మండలిలో నిరుద్యోగ యువత పక్షాన పోరాడతారన్నారు. ఈ ప్రచారంలో చందు కృష్ణ, శ్రీధర్, ఉపేందర్, కరీముల్లాబాబా, బత్తుల ఉపేందర్, చలిగంటి వెంకట్, క్రాంతి, లాజర్, చీమ శ్రీను పాల్గొన్నారు.

జనయేత్రి చేయూత

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: మంచానికే పరిమితమై ఏ పని చేయలేక కుటుంబ పోషణ భారంగా మారిన నిరుపేద కుటుంబానికి జనయేత్రి ఫౌండేషన్ అండగా నిలిచిందని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఆదివారం పట్టణంలోని ఎన్‌ఎస్‌పీ క్యాంపుకు చెందిన బంటు వెంకన్న కుటుంబానికి రూ.41 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఎన్నో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆపదలో ఉన్న వారికి సహాయ సహకారాలు అందిస్తున్న జనయేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ ఆధ్వర్యంలో ఈ ఆర్థిక సాయాన్ని సమకూర్చారు. వెంకన్న నిస్సహాయ స్థితిని తెలుసుకున్న ఆయన సంస్థ సభ్యులకు సమాచారం అందించగా వెంటనే స్పందించి ఈ మొత్తాన్ని పోగు చేసి బాధిత కుటుంబానికి అందించారు.



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాపక్షం/హుజూర్‌నగర్: కాలచక్రం ఎంత వేగంగా తిరిగినా జీవితంలో ఎవరెన్ని ఉన్నత శిఖరాలను అదిరోహించినా, అల్లరి పనులు అక్షరశాల స్నేహానికి తొలి చిరుమానా ఐనా కాలేజీ రోజులు ప్రతి ఒక్కరి గుండెల్లో నిలిచిపోతాయి. హుజూర్‌నగర్ చైతన్య జూనియర్ కళాశాలలో2001/2003 విద్యా సంవత్సరం పూర్వ విద్యార్థుల తమ సుదీర్ఘమైత్రిని పునరుద్ధరించుకుంటూ నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం ఆదివారం అత్యంత వైభవంగా జరిగింది. దాదాపు రెండు దశాబ్దాల సుదీర్ఘ విరామం తర్వాత బాధ్యతల నడుమ బిజిగా ఉన్న మిత్రులంతా ఒకేతాటిపైకి రావడం విశేషం. ఈ ఆత్మీయ సమ్మేళనంలో అత్యంత ప్రధాన ఘట్టం గురుపూజోత్సవం తమకు విద్యాబుద్దులు నేర్పి జీవితంలో క్రమశిక్షణను అలరించి



పజేసిన నాటి గురువులను విద్యార్థులు దైవంగా సమానంగా గౌరవించారు. అప్పటి ఉపాధ్యాయులు నవాబ్ జానీ, రాంప్రసాద్ లను వేదికంపై ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వీరవెంకటకుమార్, వీర కృష్ణ, నవీన్, నర్సింహారావు, కిషోర్, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రానికి అనుమతి

ప్రజాపక్షం/చిట్యాలఃఅనధికారికంగా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రానికి ప్రభుత్వ విప్ వేముల వీరేశం అధికారులకు ఫోన్ చేసి ధాన్యం కొనుగోలు చేసేలా చర్యలు తీసుకున్నారు. వివరాల లోకి వెళితే నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటి కేంద్రంలో మునుగోడు రోడ్డులోని రైల్వే ట్రాక్ సమీపంలో రైతులు ధాన్యాన్ని రాశులుగా పోశారు. కాగా కల్లంలో పోసిన ధాన్యం గత శుక్రవారం కురిసిన భారీ వర్షానికి తడవంతో రైతులు ఇబ్బందులు పడ్డారు. ఈ నేపధ్యంలో విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ వేముల వీరేశం తక్షణమే స్పందించి ధాన్యం రాశుల పరిస్థితిని పరిశీలించి రైతుల సమస్యలను తెలుసుకోవాలని స్థానిక కాంగ్రెస్ నాయకులను ఆదేశించారు. కాంగ్రెస్ నాయకులు అక్కడికి వెళ్ళి రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైల్వే గేట్ సమీపంలో రైతులు ధాన్యం



ఆయన వెంటనే స్పందించి నల్లగొండ జిల్లా డిఎస్ ఓతో ఫోన్‌లో విషయాన్ని చేరవేసి ధాన్యం కల్లానికి తక్షణమే అధికారిక అనుమతి మంజూరు చేసి కొనుగోళ్లు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పందిరి గీతారమేష్, వైస్‌చైర్మన్ గుండెబోయిన శ్రీలక్ష్మి సైదులు, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పోకల దేవదాను, పట్టణ శాఖ అధ్యక్షులు ఎద్దులపురి కృష్ణ, నాయకులు షేక్ ఇబ్రహీం, దేశపాక రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యతా ప్రమాణాలతో అభివృద్ధి పనులు



ప్రజాపక్షం/హాలియా: స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు శాంతినగర్‌లో టీయూఎఫ్ఐడీసీ నిధులు రూ.3.80 లక్షలతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి.నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపడుతున్నారు.స్థానిక ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి సహకారంతో,మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి సమాలోచన మేరకు ఈ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.9వ వార్డు కౌన్సిలర్ చెరుపల్లి ముత్యాలు పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ, నాణ్యతతో నిర్మాణాలు జరిగేలా చర్యలు తీసుకుంటున్నారు.సీసీ రోడ్ల నిర్మాణం పూర్తయితే శాంతినగర్ ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు,వర్షాకాలంలో రహదారులపై ఎదురయ్యే ఇబ్బందులు తొలగనున్నాయి. ప్రజల అవసరాలను గుర్తించి,వార్డులో మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు కౌన్సిలర్ చెరుపల్లి ముత్యాలు తెలిపారు.నాణ్యమైన పనులు చేపట్టేలా నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు పేర్కొన్నారు.

వార్డు సభ్యుల హక్కులు, గౌరవాన్ని కాపాడేందుకు కమిటీ కృషి

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : గ్రామాల్లో ప్రజా సమస్యల పరిష్కారంలో వార్డు సభ్యులే మొదటి వారధి అని,వార్డు సభ్యుల హక్కుల సాధనకు, గౌరవాన్ని కాపాడేందుకు మండల కమిటీ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలంగాణ వార్డు సభ్యుల ఫోరం నల్లగొండ మండల అధ్యక్షుడు భీమనపల్లి నాగేష్ అన్నారు.ఆదివారం పట్టణంలోని పీఆర్‌టియూ భవనంలో రాష్ట్ర కోఆర్డినేటర్ పోగుల నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో నల్లగొండ మండల వార్డు సభ్యుల ఫోరం సమావేశం జరిగింది.ఈ సమావేశంలో మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన మండల అధ్యక్షులుగా భీమనపల్లి నాగేష్,మహిళా అధ్యక్షురాలు తండు శ్రీలత,యూత్ అధ్యక్షుడు సుంకరబోయిన గణేష్,ఉపాధ్యక్షులు పాలడుగు నాగయ్య, రుక్కు గౌడ్,కట్ట వినయ్,వనస సురేష్,సలహాదారుగా బాకి నర్సింహా,ప్రధాన కార్యదర్శులు బొమ్మిడి



శ్రీకాంత్,పాలెం నాగేష్ సహాయ కార్యదర్శులు మేదబోయిన శంకర్, జిల్లపల్లి సుకుమార్‌లను ఎనుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు నాగేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షురాలు నాగబెల్లి జ్యోతి,రాష్ట్ర కోఆర్డినేటర్ నాగార్జున రెడ్డి,తోటి వార్డు సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

రైతు నమోదు తప్పనిసరి

ప్రజాపక్షం/చిట్యాలఃనల్లగొండ జిల్లా చిట్యాల మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 1,839 మంది రైతులు ఇప్పటి వరకు రైతు నమోదు (ఫార్మర్ రిజిస్ట్రేషన్) చేసుకోలేదని మండల వ్యవసాయాధికారి గిరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం వీరికి పిఎం కిసాన్ పథకం ద్వారా ఆర్థిక సహాయం అందుతున్నప్పటికీ, ఇప్పటివరకు రైతు నమోదు పూర్తి చేసుకోలేదని పేర్కొన్నారు. రైతులందారూ ఎలాంటి ఆలస్యం చేకుండా వెంటనే రైతులు నమోదు చేసుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్ చేసుకోని పక్షంలో భవిష్యత్తులో పిఎం కిసాన్ పథకం ద్వారా అందే ఆర్థిక సహాయం నిలిచిపోయే అవకాశం ఉందని తెలిపారు. అంతేకాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే వివిధ రైతు సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందడంలోనూ ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందన్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియపై ఏవైనా సందేహాలు ఉంటే రైతులు తమ రైతు వేదికలలో పనిచేస్తున్న వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని గిరిబాబు పేర్కొన్నారు.

పత్తి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



ప్రజాపక్షం/గుండాల; యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం రాష్ట్రంలో ఎలొనినో ప్రభావంతో ఈ ఎడాది పత్తి రైతులు తీవ్ర సంక్షోభంతో మునిగిపోయారు. తీవ్ర వర్షాభావ పరిస్థితుల్లో ఎండల తీవ్రతకు పత్తి పంటల దిగుబడి పూర్తి స్థాయిలో పడిపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనలో మునిగిపోయారు. పత్తి పంట పెట్టిన నాటి నుండి నేటికి వరకు వర్షాలు లేక మొక్కల ఎదుగుదల లేక పత్తి కాయలు పడకపోవడం, పడిన కాయలకైనా నీరు లేక తక్కువ మోతాదులో పత్తి రావడంతో ఈ ఎడాడి ఎకరాకు కేవలం 2 నుండి మూడు క్వింటాళ్ల పత్తి మాత్రమే వచ్చే పరిస్థితులు ఉండడంతో పెట్టిన పెట్టుబడులు కూడా రావడం కష్టంగా ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ ఏడాది కూడా వడ్డీలకు డబ్బులు తీసుకువచ్చి పత్తి పంటలను వేసిన రైతులు తీవ్ర నష్టాలు చవిచూడాల్సిన వస్తున్నదని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం క్షేత్ర స్థాయిలో పరిస్థితిని తెలుకొని వ్యవసాయ అధికారులతో సర్వే నిర్వహించి నష్టపోయిన రైతులను ఆదుకునే విధంగా నష్టపరిహారం అందించాలని రైతులు వేడుకుంటున్నారు.

ప్రజాస్వామ్య వ్యవస్థను ఖూనీ చేస్తున్న బిజెపి

ప్రజాపక్షం/దేవరకొండ; దేశ ప్రజాస్వామ్య పరిరక్షణ, రాజ్యాంగ సంస్థల స్వతంత్ర్య, ప్రజల ఓటు హక్కును కాపాడాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ నాయకత్వంలో ఆదివారం ఢిల్లీలోని చారిత్రాత్మక రాంలీలా మైదానంలో నిర్వహించిన ఓట్ బచావో దేశ్ బచావో మహాధర్నాలో దేవరకొండ ఎంఎల్‌ఏ బాలునాయక్ పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర మంత్రులు, ఎంఎల్‌ఏలతో కలిసి ఆందోళనలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ప్రజాస్వామ్య పరిరక్షణ పోరాటానికి సంఘీభావం తెలిపారు. ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులు, ఎంఎల్‌ఏలు, పార్టీ ముఖ్య నాయకులతో సమావేశమయ్యారని ఎంఎల్‌ఏ బాలునాయక్ తెలిపారు. సిఎం రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు దేవరకొండ నియోజకవర్గం నుండి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సభ్యులు, అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఢిల్లీకి తరలివెళ్లినట్లు తెలిపారు.





కంఠమహేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

ప్రజాపక్షం/గరిడేపల్లి: మండల పరిధిలోని కాచవారి గూడెం గ్రామంలో శ్రీ కంఠమహేశ్వరస్వామి సుర మాంబ తల్లి ఆలయంలో ప్రత్యేక ఆదివారం గౌడ కుల స్తులు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వార్ల విగ్రహాలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. దీంతో గ్రామంలో పండుగ వాతావరణం నెల కొంది. తెలంగాణ గౌడ సమాజానికి సంభందించిన కులదైవ సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహాన్ని సర్పంచ్ రామాంజీగౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో ఆలయ చైర్మన్ జెనిగల శ్రీనివాస్, లకారం మాజీ సర్పంచ్ గురుపాదం, హుజూర్‌నగర్ గౌడ సంఘం అధ్యక్షులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, గుడిపడి నరేందర్, అయితగాని శ్రీనివాస్, సత్యనారాయణ, శ్రీనాథ్, వీరాంజీ పాల్గొన్నారు.

ఉచిత వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలి



ప్రజాపక్షం/మేళ్లచెరువు: ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచిత వైద్యసేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవా లని మెడికల్ సూపర్‌వైజర్ రాజ్‌కుమార్ అన్నారు. ఆది వారం తెల్లవారుజామున ఓ గర్భిణీకి వైద్య సిబ్బంది సురక్షితంగా సాధారణ ప్రసవం నిర్వహించారు. దీంతో తల్లిబిడ్డ ఆరోగ్యంగా ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో అసుభవనుజ్ఞులైన వైద్య సిబ్బంది ద్వారా నాణ్యమైన వైద్య సేవలు ఉచి తంగా అందిస్తున్నట్లు తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం కల్పి స్తున్న వైద్య సదుపాయాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. వైద్య సిబ్బంది సరిత, ఎఎన్ఎం ఆర్.లక్ష్మి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం

ప్రజాపక్షం/మునుగోడు : మండల కేంద్రానికి చెందిన నడిపెల్లి శ్రీనివాస్ తీవ్ర అనారోగ్యంతో బాధపడడంతో వైద్య ఖర్చుల నిమిత్తం మండల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ యువజన సంఘం జాతీయ మాల మహానాడు నాయ కులు ఇరవై వేల ఐదు వందల రూపాయలు ఆర్థిక సహా యాన్ని ఆదివారం శీను కుటుంబ సభ్యులకు అందజే శారు.ఈ కార్యక్రమంలో గోలి చెన్నకేశవులు, మును గోడు జాతీయ మాల మహానాడు అధ్యక్షులు బొల్లు సైదులు.సంఘం అధ్యక్షులు పెరుమాండ్ల ప్రణయ్ కుమార్ పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు మద్దతు ఇవ్వాలి



ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : త్వరలో జరగనున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని మాజీ శాసనసభ్యుడు కంచర్ల భూపాల్ రెడ్డి టీఎన్జీవో నాయకులను కోరారు. భూగర్భ జలవనరుల శాఖలో సూపరింటెండెంట్ గా పనిచేస్తూ ఆదివారం పదవీ విరమణ పొందిన ఆకునూరు లక్ష్మయ్య సన్మాన సభలో ఆయన పాల్గొని లక్ష్మయ్య దంపతులను సన్మానించారు.ఈ సందర్భంగా భూపాల్ రెడ్డి మాట్లాడుతూ లక్ష్మయ్య భూగర్భ జలవనరుల శాఖలో అనేక బాధ్యతలు విజయవంతంగా నిర్వహించారని కొనియాడారు. వాస్తవానికి ఈ సభ టీఎన్జీవో హాల్ లో జరగాల్సి ఉండగా,తాను హాజరవుతున్నాననే రాజకీయ కార ణంతో కొందరు టీఎన్జీవో నాయకులు అడ్డుకుని లక్ష్మయ్యను అవమానపరిచారని,ఇది శోచనీయ మని అన్నారు.లక్ష్మయ్యను బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్నామని,పార్టీలో చేరి పానగల్ కు పూర్వవైభవం తీసుకురావాలని కోరారు.పార్టీలో సముచిత స్థానం కల్పించి గౌరవిస్తామన్నారు.బీఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు,టీఎన్జీవో మాజీ అధ్యక్షుడు గుండవరపు దేవీప్రసాద్ రావు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో టీఎన్జీవోలు విశేష పోరాటాలు చేశారని గుర్తుచేశారు. కేసీఆర్ ప్రభు త్వంలో టీఎన్జీవోలకు 43 శాతం ఫిట్ మెంట్ ఇచ్చా రన్నారు. ఈ కార్యక్రమంలో నగర బీఆర్ఎస్ అధ్య క్షుడు భువనగిరి దేవేందర్,కంచనపల్లి రవీందర్ రావు,కొండూరు సత్యనారాయణ,కార్పొరేటర్లు కొండూరు దీపికా ప్రవీణ్ రెడ్డి,బాణావత్ దీప్లా, రావుల శ్రీనివాస్ రెడ్డి,జమాల్ ఖాద్రి, పెరిక కరణ్ జయరాజ్, యాట జయప్రదా రెడ్డి,జిల్లా టీఎన్జీవో మాజీ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు.

పట్టభద్రుల ఓటు నమోదు కార్యక్రమం



ప్రజాపక్షం/మర్రిగూడ : అర్హులైన ప్రతి పట్టభ ద్రుడు వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు జాబితాలో తమ పేరును నమోదు చేసుకోవాలని మాల్ మార్కెట్ మాజీ చైర్మన్ దంటు జగన్ కోరారు.ఆదివారం మండలం లోని చౌరస్తాలో బీఆర్ఎస్ మండల పట్టభద్రుల కోఆర్డినేటర్ వనమాల మహేష్ ఆధ్వర్యంలో ఓటు నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల ఓటు హక్కు ప్రజాస్వామ్య బలోపేతానికి పునాది అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మోహన్ రెడ్డి,ఎడ్ల శ్రీరాములు,బచ్చు రామకృష్ణ, ఊరిపక్క నాగేష్,వల్లముల సంతోష్,బీరప్ప,యాద గిరి,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

లైఫ్ స్టార్ హాస్పిటల్ వార్షికోత్సవంలో రామదాసు శ్రీనివాస్



ప్రజాపక్షం/మర్రిగూడ : లైఫ్ స్టార్ హాస్పిటల్ వార్షికోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రామదాసు శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా హాస్పిటల్ యాజమాన్యం రామదాసు శ్రీనివాస్ ను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించింది.అనంతరం రామదాసు శ్రీనివాస్ లైఫ్ స్టార్ హాస్పిటల్ ఎండీ వినోద్ ను, వైద్య బృందాన్ని శాలువాలతో సత్కరించి వార్షికో త్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ మరింత అభి వృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్ర మంలో ఆర్ఎంపీ డాక్టర్ రమణ,మాల్ మార్కెట్ డైరెక్టర్ జమ్ముల వెంకటేష్,మర్రిగూడ మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఐతపాక జంగయ్య,యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు లవకు మార్,సిలువేరు యాదయ్య,రామిని సంతోష్, గ్యార వెంకటేష్,మాడెం గిరి తదితరులు పాల్గొన్నారు.

తొలిగించిన జెబిఎం బస్సు డ్రైవర్లను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి

ప్రజాపక్షం/నూర్యాపేట టౌన్ : తొలిగించిన జెబిఎం బస్సు డ్రైవర్లను వెంటనే విధుల్లోకి తీసుకో వాలని సిఐటియు జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటే శ్వర్లు డిమాండ్ చేశారు. ఆర్‌టిసి డిపోలో పనిచే స్తున్న ఎలక్ట్రికల్ బస్సు డ్రైవర్లుగా గత 15 నెలలుగా పనిచేస్తున్న డ్రైవర్లను యూనియన్ పెట్టుకున్నారనే నెపంతో కక్ష పూర్తిగా దాదాపుగా 16 మంది కార్మి కులను ఎలాంటి తప్పు లేకున్నా యూనివర్సల్ మీటబిలిటి మేనేజర్ ముత్యాల వెంకట సురేష్ తొల గిస్తున్నారని విమర్శించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఆర్‌టిసి డిపో గేటు ముందు ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టబద్ధంగా యూనియన్ పెట్టు కొని కనీస వేతనాల కొరకు పోరా డుతున్న డ్రైవర్లపై వెంకట్ సురేష్ అక్రమంగా తొలగించడంపై మండిపడ్డారు. కార్మికులకు వచ్చే వేతనం నుండి రూ.2వేలు పిఎఫ్ పేరుతో కట్ చేస్తూ పిఎఫ్ ఖాతాలో జమ చేయకుండా కాజే స్తున్నారని, హెల్త్‌కార్డు యాజ మాన్యం ఇవ్వాల్సి ఉండగా ప్రతి కార్మికుని దగ్గర నుండి రూ.250 వసూలు చేసి ఇంత వరకు హెల్త్ కార్డులు ఇవ్వలేదని ఆరోపిం చారు. డ్యూటీలో జరిగిన చిన్న చిన్న పొరపాటు లను ఆసరాగా చేసుకొని ఒక్కొక్క కార్మికునికి రూ.25వేలు ఫైన్ వేస్తూ ముక్కు పిండి వసూల్ చేస్తు న్నారని తెలిపారు. తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జెబిఎం బస్సు డ్రైవర్ల సంఘం అధ్యక్షులు జానకిరాములు, ఆర్‌టిసి మాజీ రిజినల్ సెక్రటరీ కె. రాంబాబు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కోట గోపి, ఉపేందర్, సతీష్, సందీప్, వీరబోయిన రవి, నవీన్ రెడ్డి పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ఆకాంక్ష విద్యార్థుల ఎంపిక



ప్రజాపక్షం/హాలియా: అక్టోబర్ 28న నల్లగొండలోని మేకల అభినవ్ స్టేడియంలో జరిగిన ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి అండర్ 19క్రికెట్ పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు హాలియాలోని ఆకాంక్ష పాఠశాలకు చెందిన పి అశ్వద్,వి దినేష్‌లు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోదాల రవీందర్ తెలిపారు.ఎంపికైన విద్యార్థులు నవంబర్ 1,2,3 వ తేదీలలో స్కూల్ గేమ్స్ ఫడరేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి మహబూబ్ నగర్ లో జరిగే రాష్ట్రస్థాయి అండర్19 క్రికెట్ పోటీ లలో పాల్గొంటారని చెప్పారు.ఎంపికైన విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

లింగ మంతుల స్వామి విగ్రహ ప్రతిష్ట



ప్రజాపక్షం/త్రిపురారం : మండలంలోని పెద్దదేవులపల్లి గ్రామంలో యాదవ కులస్తుల ఆధ్వర్యంలో ఆదివారం గంగ పార్వతి సమేత లింగమంతుల స్వామి, చౌడమ్మ, పోతురాజు విగ్రహ ప్రతిష్ట కార్య క్రమం వైభవంగా నిర్వహించారు.యాగ్నికులు అనుముల శరత్ బృందం వేదమంత్రోచ్చారణల నడుమ ముందుగా విఘ్నేశ్వర పూజ, పుణ్యావాచనం, కర్తన్యాసం,బీజన్యాసం,ప్రాణ ప్రతిష్ట, కళా న్యాసం, కల్యాణ హోమం, మంత్రపుష్పం కార్యక్రమాలు జరిపిం చారు.స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వ హించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుండెబోయిన వెంకటే శ్వర్లు,ఐఎన్‌టియూసీ జిల్లా అధ్యక్షుడు అంబటి సోమయ్య, కోటేష్ యాదవ్,నగేష్ యాదవ్, అనుముల శ్రీనివాస్ రెడ్డి,బహుసతుల నరేందర్,పెద్దబోయిన శ్రీనివాస్,జానపాటి సతీష్ యాదవ్,కల కొండ వెంకటేశ్వర్లు,శ్రీకాంత్ పాల్గొన్నారు.

జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: భారత ప్రజాస్వామ్యం అత్యంత ప్రమాదంలోనూ సంక్షోభంలోనూ ఉందని ఎంసీపీఐయు కేంద్ర కమిటీ సభ్యులు వస్కుల మట్టయ్య తెలిపారు. ఆదివారం పార్టీ కేంద్ర కమిటీ పిలుపు మేరకు ఎంసీపీఐయు నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ మండలంలోని యాద్గారపల్లి గ్రామంలో రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల ప్రక్రియను హైజాక్ చేసి ఓటర్ల జాబితాను తారుమారు చేస్తోందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఎంసీపీఐయు జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ, ఎంసీపీఐయు జిల్లా సహాయ కార్యదర్శి పోతుగంటి కాశి, జిల్లా నాయకులు రామాంజి జ్యోతి, సైదులు, మహేష్, సందీప్, ఇమ్మాని యేల్, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ప్రభుత్వంతో న్యాయం



ప్రజాపక్షం/నూతనకల్ : ప్రజాప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజాలకు న్యా యం జరుగుతుందని మం డల కాంగ్రెస్ అధ్యక్షుడు కట్ట మల్లారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని చిల్పుకుంట్ల గ్రామంలో నూతన ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ, గృహప్రవేశ కార్యక్రమం, ఇంద్ల వద్ద ట్యాంకుల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఆలకుంట్ల మౌనికకు రూ.32వేల ముఖ్య మంత్రి సహాయనిధి చెక్కును అందజేసి మాట్లాడారు.



భారీగా నల్లబెల్లం, పటిక, నాటుసారా స్వాధీనం

ప్రజాపక్షం/డిండి; నాటుసారా తయారీ దారులపై కఠిన చర్యలు తీసుకుంటామని నాటు సారాను తయారుచేసి విక్రయించొద్దని దేవరకొండ ఎక్సైజ్ ఇన్‌చార్జీ సిఐ జి. హరి కృష్ణ తెలిపారు. ఆదివారం దేవరకొండ ఎక్సైజ్ సిఐ ఆధ్వర్యంలో గుండ్లపల్లి మండలంలోని డాక్యాతండాలో నాటు సారాయి స్థావరంపై దాడి నిర్వహించారు. ఈ దాడిలో అక్రమంగా నల్లబెల్లం, పటిక, నాటుసారా నిలువ ఉంచిన మహిళపై కేసు నమోదు చేశారు. సదరు మహిళ వద్ద నుండి 20 లీటర్ల నాటు సారాయి, 180 కిలోల నల్ల బెల్లం, 90కేజీల పటికను స్వాధీనం చేసుకున్నట్లు తెలి పారు. నాటుసారా తయారీ, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఇంచార్జీ సిఐ జి. హరికృష్ణ తెలిపారు. ఈ దాడిలో ఎక్సైజ్ ఎస్ఐ గురువయ్య, సిబ్బంది క్రాంతి, సురేష్‌లు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం



ప్రజాపక్షం/మర్రిగూడ :రాంరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని తానేదారిపల్లి కాలనీకి చెందిన వాటికోటి కొండయ్య మరణించిన విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ లపంగి నర్సింహా వారి కుటుంబాన్ని పరామ ర్శించి,అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ.5,000 ఆర్థిక సహాయాన్ని అందించారు.కష్టకాలంలో బాధిత కుటుంబా నికి అండగా నిలవాలనే ఉద్దేశంతో సర్పంచ్ ఈ సహా యాన్ని అందించడం పట్ల గ్రామస్తులు అభినందిం చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పొగాకు సైదులు, వార్డు సభ్యులు పగిల్లా శంకర్, పగిల్లా వంశీ,భీమనగోని యాదయ్య, లపంగి మహేందర్,పగిల్లా రమేష్,వాటికోటి జగన్,వాటికోటి ఆదిమయ్య తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గోమాత పూజ

ప్రజాపక్షం/నాంపల్లి : మండల కేంద్రంలోని శ్రీ గోమాత గోశాలలోని శ్రీ రాధా రుక్మిణి సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ సన్నిధానంలో బెల్లి సత్తయ్య దంపతులు భక్తిశ్రద్ధలతో గోపూజ కార్యక్రమాన్ని నిర్వహిం చారు.హిందూ సాంప్రదాయంలో గోమాతను సకల దేవ తల స్వరూపంగా భావిస్తూ పూజించడం ఆనవాయితీగా వస్తోంది. ఆలయ ఆధ్యాత్మిక వాతావరణంలో గోమాత పూజ భక్తిభావంతో సాగింది.ఈ కార్యక్రమంలో భాగంగా వార్డు సభ్యులు జాల సుష్మ, కిరణ్ యాదవ్ తమ కుమారు నికి అన్నప్రాశన కార్యక్రమాన్ని నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు.



కంటి చూపును సంరక్షించుకోవాలి

ప్రజాపక్షం/మునుగోడు : కంటి చూపుతో ఏ ఒక్కరూ బాధపడొద్దనే ఉద్దేశంతో తమ మాతృ మూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ పేరిట ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, సుశీలమ్మ ఫౌండేషన్ చైర్మన్ కోమటిరెడ్డి లక్ష్మి అన్నారు.ఆదివారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 18వ విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి దంపతులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.అనంతరం తమ మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ చిత్రప టానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నాలుగు కౌంటర్లలో కళ్లు పరీక్షించుకుంటున్న వృద్ధులు,మహిళలను దంపతులు ఆత్మీయంగా పలకరించి శిబిరం తీరును పరిశీలించారు. ఆపరే



షన్లకు ఎంపికైన వృద్ధులకు నేనున్నానంటూ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ డీసీసీబీ మాజీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, చండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారా యణ,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భీమన పల్లి సైదులు, వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

2028లో తెలంగాణలో బిసిల రాజ్యాధికారమే లక్ష్యం



ప్రజాపక్షం/తిప్పర్తి : తెలంగాణలో బీసీల రాజ్యా ధికారమే లక్ష్యంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేపట్టిన బీసీ రాజ్యాధికార యాత్ర 39వ రోజు నల్లగొండ జిల్లా తిప్పర్తి మండలానికి చేరుకుంది.తిప్పర్తి మండల కేంద్రానికి చేరుకున్న తీన్మార్ మల్లన్నకు పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో ఆయన రాష్ట్ర రాజకీయాలు,బీసీలకు జరుగు తున్న అన్యాయం, రాజకీయ ప్రాతినిధ్యం తది తర అంశాలపై తీవ్రస్థాయిలో మాట్లాడారు సభ జరుగుతున్న సమయంలో విద్యుత్ సరఫరా నిలి చిపోవడంపై తీన్మార్ మల్లన్న తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ ఘటనపై నల్లగొండ ఎమ్మెల్యే,రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని లక్ష్యంగా చేసుకుని ఘాటైన వ్యాఖ్యలు చేశారు. ఎవరి నియోజకవర్గం ఇది వెంకట్‌రెడ్డిదా ఏంది లైట్ బంద్ చేస్తావా రేపు నీ లైట్లు కూడా బంద్ చేస్తా. బీసీల దమ్ము ఏందో చూపిస్తా నేడు సాయంత్రం 7 గంటలకు నల్లగొండ క్లాక్‌టవర్ వద్దకు వస్తా.దమ్ముంటే చూసుకుందాం తేల్చు కుందాం అంటూ బహిరంగంగా సవాల్ విసి రారు.రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి సంబం ధించిన ప్రభుత్వ పథకాల నిధుల పంపిణీలో బీసీ లకు తగిన వాటా దక్కడం లేదని మల్లన్న ఆరో పించారు.

సబ్బండ వర్గాల ఐక్యతతోనే రాజ్యాధికారం

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : దేశంలోని సబ్బండ వర్గాల ఐక్యతతోనే రాజ్యాధికారం సాధ్య మవుతుందని ఎంబీసీ జాతీయ కన్వీనర్ కొండూరు సత్యనారాయణ అన్నారు.బీసీల హక్కుల సాధన కోసం అన్ని బీసీ కులాలు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఆది వారం నల్లగొండలోని సాగర్ రోడ్డులో ఉన్న రజక సంక్షేమ భవనంలో రజక సంక్షేమ భవన కమిటీ అధ్యక్షులు ఆమంచి అంజయ్య సంతాప సభ నిర్వహించారు. దూదిగామ సత్తయ్య,దామెర వేణు అధ్యక్షతన జరిగిన ఈ సభలో పలువురు బీసీ సంఘాల నాయకులు,ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని అంజయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన కొండూరు సత్యనారా యణ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం జనగణనలో కులగణన చేపట్టడంలో



విఫలమైందని విమర్శించారు. అనంతరం బీసీ సంక్షేమ సంఘం జాతీ య ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి,ఎన్ఆర్ఐ బీసీ సెల్ అధ్య క్షులు దూదిగామ కిరణ్ కుమార్, రజక వృత్తిదా రుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ల ఆశయ్య,బీసీ ఇంటెలెక్చువల్ ఫోరం ఉమ్మడిజిల్లా చీఫ్ కోఆర్డినేటర్ నేలపట్ల చంద్రశేఖర్,దాసోజు బ్రహ్మచారి,ఎల్.వి. యాదవ్, సైదులు,అంజ య్యకు నివాళులర్పించారు.

ఓటు హక్కు పరిరక్షణే లక్ష్యం.. ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయం

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని, ఓటు హక్కును పరిర క్షించాలని డిమాండ్ చేస్తూ న్యూఢిల్లీలోని చారి త్రాత్మక రామ్‌లీలా మైదానంలో ఆదివారం నిర్వ హించిన ఓటు బచావో దేశ్ బచావో మహార్యా లీలో నల్లగొండ జిల్లా కాంగ్రెస్ నాయకులు పాల్గొ న్నారు. నల్లగొండ డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా గౌరవ ప్రభుత్వ విప్,నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, మిర్యాల గూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్,భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, డెయిరీ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి తదితరులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయ కులు మాట్లాడుతూ ఓటు హక్కును పరిరక్షిం చడం, ప్రజాస్వామ్య విలువలను కాపా డటం,రాజ్యాంగ స్ఫూర్తిని నిలబెట్టడం ప్రతి ఒక్కరి బాధ్యతని పేర్కొన్నారు.ప్రజాస్వామ్య వ్యవ స్థకు ఓటు హక్కు పునాది అని, ఆ హక్కుకు ఎలాంటి విఘాతం కలగకుండా కాపాడుకోవా ల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షుడు జిల్లపల్లి పర మేష్,ఎస్‌పి సెల్ జిల్లా అధ్యక్షుడు బోడ స్వామి,జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల రాజేందర్ రెడ్డి,పోసిరెడ్డి సంతోష్ రెడ్డి, కుకుడాల బాలకృష్ణ, గోపిశెట్టి రాంబాబు,జిల్లా కార్యదర్శి పగిళ్ల రాజు,పళ్ల రవితేజ,సూర ఆంజనేయులు తదిత రులు పాల్గొన్నారు.



రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: మిర్యాలగూడ మండలం తుంగప హాడ్ గ్రామ శివారులో కురిసిన అకాల వర్షం కారణంగా దెబ్బతిన్న వరి పంటలను తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పరిశీలించారు. ఆదివారం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి, జాతీయ పార్టీ క్రమశిక్షణ కమిటీ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు అకాల వర్షం కారణంగా దెబ్బతిన్న పొలాలను పరిశీలించిన సందర్భంగా మాట్లాడారు. ఇంకా వారం రోజుల్లో చేతికి వచ్చి కోతకు సిద్ధంగా ఉన్న పంట పొలాలు నీటితో అడ్డం పడిపోవడంతో నష్టపోయిన రైతులను ఆదు కోవాలని డిమాండ్ చేశారు.అకాల వర్షం కారణంగా లింగరాజు, మచ్చా రాములుతో పాటు ఇతర రైతులు అప్పులు చేసి సాగు చేసిన పొలాలు పాడై తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ పట్టణ పార్టీ కన్వీనర్ వడ్డెబోయిన శ్రీనివాస్, మండల పార్టీ కన్వీనర్ చిలకల వెంకన్న, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకుడు మచ్చా సైదులు, చావలి వెంకటేశ్వర్లు, సజ్జల రామాంజిరెడ్డి, బాధిత రైతులు లింగరాజు, రాములు పాల్గొన్నారు.

ఓటు హక్కును కాపాడుకోవాలి



ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ ; ఓటు హక్కును కాపాడుకుందాం ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకుందామని డివైఎఫ్ఐ జిల్లా అధ్య క్షులు సానబోయిన ఉపేందర్ పిలుపునిచ్చారు. ఆదివారం డివైఎ ఫ్ఐ జిల్లా కార్యాలయంలో 47వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరిం చుకొని డివైఎఫ్ఐ జెండా ఆవిష్కరించి మాట్లాడారు. సమసమాజ స్థాపన కోసం నా దేహం ముక్కలు అయిన నా దేశాన్ని ముక్కలు కానివ్వం అని నినదిస్తూ స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని మీసాల వయసులో ఉరికంబాన్ని ముద్దాడిన భగత్‌సింగ్ స్ఫూర్తితో అందరికి విద్య ఉపాధి వైద్యం అనే లక్ష్యాలతో 1980లో ఏర్పడిన డివైఎఫ్ఐ 47వ ఆవిర్భావ దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందన్నారు. కేంద్రం సర్ పేరుతో ఓట్లను తొలగిస్తూ ఓటు చోరీ చేస్తూ మరల కూడా అధికారంలోకి రావడానికి వాళ్లకు ఉన్నటువంటి అవకా శాలు అన్నిటిని కూడా ఉపయోగిస్తూ ప్రజలను ప్రజల నమ్మకాలను కొల్లగొడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నెమ్మాది వెంకటేశ్వర్లు, మట్టిపల్లి సైదులు, జిల్లెపల్లి నరసింహా రావు, బచ్చలకూరి సురేందర్, వెల్పుల ఉత్తేజ్ కుమార్, వెల్పుల వెంకన్న, సాయికుమార్, వీరబోయిన రవి పాల్గొన్నారు.

శాంతి, కరుణ, ప్రేమ సమానత్వమే ఇస్లాం సిద్ధాంతం

ప్రజాపక్షం/దేవరకొండ; దేవరకొండ ఈద్గా కమిటి, మదర్స మిస్బ ఉల్ ఉలుమ్, జమియత్ ఉలేమా ఏ హింద్ ఆధ్వర్యంలో స్థానిక ఆఖ్సా మస్జీద్‌లో జరిగిన 36వ జల్సా సీరతున్ నబీసభలో ముఖ్య అతిథిగా ఆరిఫ్ బిల్లా షా జమలుర్ రహేమాన్ సాహెబ్ హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త సమాజంలో నెలకొన్న అజ్ఞానాన్ని, అసమానతలను తొలగించడా నికి ఎంతో కృషి చేశారని అన్నారు. ఈకార్యక్రమంలో ముఫ్తి సయ్యద్ అంజద్ అలి ఖాస్మి, ఈద్గా కమిటి అధ్యక్షులు సయ్యద్ అజీమోద్దిన్, ముఫ్తి మహ్మద్‌రిజ్వాన్, ముఫ్తి అఫ్రోజ్ ఖాన్, సయ్యద్ మాజీద్ అలి, మదర్స నాజిమ్‌సాధిఖ్ హుస్సేన్, హాఫిజ్ హబీబొద్దిన్, రహత్‌అలి, నజీరోద్దిన్, ఇలియాస్, రహీం అక్రమ్‌సాబ్, సులేమాన్, కమాలోద్దిన్, ముర్తుజా, గౌస్, షబ్బీర్, సాలర్ ఖదీర్, సలీం, ఖాజా మైనోద్దిన్, దస్తగిరి, షకీల్ తదితరులు పాల్గొన్నారు.

